బొమ్మ: శ్రీ బాష

'మీనం! మీనం! లేగదూడ తల్లి దగ్గరకు వెళ్లటం లేదేం?' గుంజ త్రాడు విప్పి మెడమీద వేసినా, ఉన్నతావునుంచి కదలటానికి ఉద్యమించని దూడవైపు పరీక్షగా చూస్తూ అన్నాడు రాఘవయ్య.

'దానిక్కూడా ఫేషన్లు తెలుస్తున్నాయేమో. అమ్మా' అని ఆప్యాయంగా తల్లిని పిలవడం, ప్రేమగా తల్లి

వాళ్లో తల దాచుకోడం, ఈ రోజుల్లో నెగటుగా మరి. అసలు మన చాదస్తం గాని అమ్మా నాన్నల అవసరం ఈ రోజుల్లో ఎవరికుందండీ. ఎప్పుడూ తనేమో, తన చదువేమో, తన లోకమేమోగాని తనమీద అభిమానం చూపే తలిదండ్రులంటూ ఒకళ్లున్నారని, వాళ్లముద్దూ ముచ్చట తీర్చవలసిన బాధ్యత తమకుందని కలలో గూడా అనుకోరేమో ఈనాటి పిల్లలు.' మీనాక్షమ్మ గొంతు ఖంగుమంది.

మరొకరైతే ఆమె మాటల్ని మరోలా అర్థంచేసుకుని, ఆవిడ సంతానం తల్లియెడ నిర్లక్ష్యాన్ని చూపుతోందని భావించే వారేమోగాని రాఘవయ్య అలా అనుకోలేదు. ఆయనకు తెలుసు మీనాక్షమ్మ కూతుర్ని తప్పుపట్టే ధోరణిలో అలా మాట్లాడటం లేదని, అలా ఎన్నడూ మాట్లాడదని, పైపెచ్చు కూతురి చేతలకు పొంగిపోయే మాతృత్వమే ఆమె మాటల్లో ధ్వనిస్తోందనీను.

కన్నులర మూసి, కదిలే వోపిక లేనట్లు దిగాలుగా నిల్చున్న దూడను రెండు చేతుల్తోనూ ముందుకు నడిపిస్తూ అన్నాడు, రాఘవయ్య 'నీదంతా చాదస్తం. దూడ పాలు త్రాగకపోవడానికీ, లోకంలోని పిల్లలి పోకడలకీ పోలిక లున్నాయంటావ్. జంతు, మానసిక శాస్త్రాల్లో నీకు డాక్టరేట్ యిస్తే బావుండు, వోర్మ్యాసుకుని పడి వుంటావ్.'

'మీకు వేళాకోళంగానే ఉంటుంది. మీరసలు ఏ విషయాన్ని లోతుగా ఆలోచించారు గనుక. వయసు పైబడుతున్న ఒక్క కూతుర్ని ఒక అయ్యచేతిలో పెడితే కన్యాదాన ఫలం దక్కుతుందని నాలుగేండ్ల నుంచి చెవిలో యిల్లుగట్టుకు పోరితే ఆ విషయమేమైనా ఆలోచించారా? పోనీ, పిల్ల పెద్దదైంతర్వాతనైనా పెళ్లి విషయం తలపెడతారేమోనంటే అదీలేదు. ఉన్న బాధ్యతల గురించి ఆలోచించక పోవడం అటుంచి అవసరం లేని బరువును నెత్తిన పెట్టుకుంటారదేం ఖర్మమో.'

'బరువేమిటి మీనం?'

'మీనంలేదు, మేషంలేదు. ఈ ఆవు విషయం నేననేది. ఈ ఆవు, దూడ, కాపలావాడు, ఆవు సరిగా పాలివ్వడంలేదని, దూడ తల్లిదగ్గరకు వరుగెత్తలేదని—ఈ పటాటోపమంతా ఎందుకు?'

'నీ కోసమే ననుకోరాదూ?'

'ఇదో మెహర్బానీ. బాగా నేర్చుకున్నారు, ప్రతిదీ నీ కోసమేనంటూ'

'కాదని నీవంటే కాకుండాపోతుందా? శరీరంలో వాతరో ప్రకోపించి లావెక్కుతున్నావని, మాటిమాటికీ నడుము నొప్పికి ఆతిథ్యమిస్తున్నావని, వాటి నివారణకి ఆవుపాలు మంచిదనీ కదూ ఇదంతా? అసలు నీ వాత తత్వమే ఈ దూడకు గూడా వస్తోందేమో. అందుకనే మత్తుగా వుంది యివాళ. లేకపోతే 'పొదుగులోకి మొహాన్ని నెట్టినా పుడిసెడు పాలు కుడిచిందేమో చూడు.' పాలు త్రాగవి దూడను యథాస్థానంలో కట్టివేసి స్నానాల గదివైపు నడిచాడు రాఘవయ్య.

'నాకోసమేం కొన లేదు, మీ ముద్దుల కూతురికి, మీకు గేదెపాలు పడటం లేదని కొన్నారు...' ఇంకా ఏదో మాట్లాడబోయిన మీనాక్షమ్మ అక్కడ భర్త లేకపోవడం గమనించి మిన్నకుండి పోయింది. మసక వెలుతురు క్రమేపీ అంతర్ధానమౌతుంటే చీకటి చిక్కపడుతోంది. చీకట్లోనే ఆవుదూడను పరిశీలనగా చూసి, రెండు చేతుల్తోనూ దూడ ముట్టెను ప్రేమతో నిమిరి 'పిచ్చి మొద్దూ, ఎందుకలా వున్నావ్? అజీర్ణం చేసిందా ఏం? కాస్త ఉప్పైనా తిందువుగాని వుండు' అని లోపలికి పోబోతూ పైకి చూసింది మీనాక్షమ్మ. మేడమీద గదిలో నుండి దీపం వెలుగు మంచితనంలా లోకమంతా వ్యాపించాలని కాబోలు కిటికీలో నుంచి బయటికి దూకుతోంది. కిటికీ దగ్గర్నుంచి ఎవరో లోపలికి వెళ్లిన గుర్తుగా గదిలో నీడ కదిలాడింది.

* * *

అమ్మడూ, జయం!' జయమ్మ ఉలిక్కి పడింది. చేతిలోని పుస్తకాన్ని మూసి అవతల పెడుతూ వాకిలివైపు చూసింది. మీనాక్షమ్మను చూసి నొసలు చిట్లించింది.

'అన్నం తిందాం రా తల్లీ'

'నాకక్కర్లేదు'

'అక్కర్లేదూ! అదేమిటేవ్, ఎందుకని? ఆదుర్దాగా అడిగింది. ఆమె ఆదుర్దాను గమనించిన జయమ్మ చిరాగ్గా అంది 'ఆకలిగా లేదులే వెళ్లు'

'అదేమిటే కసిరి కొడ్తావ్. అన్నం తినమన్నానుగాని హాలాహలం మింగమన లేదుగా' దీర్ఘం తీసింది మీనాక్షమ్మ.

'నీకు పుణ్యముంటుంది, ఆ హాలాహలం తెచ్చిపెట్టు' జయమ్మ కళ్లల్లో నీరు నిండింది.

'అయ్యో, అయ్యో! ఇదేం చోద్యమే. ఎవరన్నా వింటే నవ్వి పోతారే' అని కొంచెం ఆగి, కూతురికి దగ్గరగా జరిగి 'ఎందుకమ్మా జయం, అలా వున్నావు. ఒంట్లో బావుండలేదా?' అంటూ జయమ్మ నుదుట చేయి పెట్టి చూసింది. బుగ్గల్ని తాకి చూసింది. శరీరం— వేడిగా ఉందేమోనని ఆమె భయం.

'జయమ్మకు శరీరమంతా తేళ్లు జెర్రులు పాకినట్లుగా వుంది. కాని ఆ సంగతి ఎలా చెప్పగలదు? 'నీ స్పర్శే నాకు అసహ్యత కలిగిస్తోంది. నన్ను ముట్టుకోవద్దు' అని తల్లికి ఎలా చెబుతుంది? అయిష్టమైనదాన్ని భరించనూ లేక, తన మనోగత భావాన్ని పైకి చెప్పనూ లేక సతమతమై పోతోంది. 'అబ్బా' అంటూ రెండు చేతుల్తోనూ తల పట్టుకుంది.

'తలనొప్పిగా వుందిటే. చెప్పవేం మరి. డాక్టర్ని పిలిపించనా?' ఒద్దన్నట్లు తల అడ్డంగా వూపింది జయమ్మ.

'తల నొప్పిగా వుందని, డాక్టర్ని పిలిపిస్తానంటే వొద్దంటావేమిటే. అంతా నీయిష్టమేనా? నా ప్రాణాల్ని తోడేస్తున్నావ్. నిన్నింతవరకూ యిలా తయారు చేసిన మీ నాన్న ననుకోవాలి. ఊఁ ఒకటే గారాబం చెప్పినా వినుకోరు...'

అలా ఏదో చెబుతూనే వుంది మీనాక్షమ్మ. కాని జయమ్మ వినిపించుకోడం లేదు ఒక విషయంలో నుండి మరో విషయంలోకి దుముకుతూ ఎడతెరిపిలేకుండా ఏదో మాట్లాడుతూనే వుంటుంది. ఆ

ఆ ప్రవాహానికి తను తట్టుకోలేదు. ఆ ప్రవాహం ఆవిడ నోటంట రాకుండా వుండాలనే తను ముక్తసరిగా ఒకటి రెండు మాటలు మాట్లాడుతుంది. తను తక్కువ మాట్లాడికూడా ప్రయోజనం లేక పోతోంది. ఏదో ఒకమాట పట్టుకుని 'కీ' యిచ్చిన అలారంలా వాగేస్తుంది. చివరికి తన తండ్రిమీదుగా ఆ ప్రవాహం ఆగిపోతుంది. ఆయనలో ఏదో తప్పు పట్టడమే ఆమె ధ్యేయమైనట్లు అనిపిస్తుంది. అది తను సహించలేదు.

జయమ్మ మౌనంగా కూర్చోడం మీనాక్షమ్మ వాక్ప్రవాహానికి ఆనకట్ట కట్టినట్లయింది.

'పోనీ, యింట్లో వున్న మాత్రయినా తెచ్చి వేస్తానుండు ఈ పూటకు' మీనాక్షమ్మ క్రిందికి వెళ్లిపోయింది.

హాని వెలిసినట్లనిపించింది జయమ్మకు. ఒక ప్రమాదంనుండి బయటపడి మరో ప్రమాదాన్ని తప్పించుకునేందుకు ప్రయత్నించే ప్రాణిలా తలుపుదగ్గరకు పరుగెత్తి, తలుపుమూసి గడియపెట్టింది జయమ్మ.

వెనక్కు తిరిగిన జయున్మకు గోడమీద కేలెండరులోని యశోద, బాలకృష్ణుడు కనిపించారు. యశోద కూర్చుని చల్లకుండలోనుండి వెన్నను తీస్తోంది. ఆమె వెనకాల నిల్చుని ఆమె కుడిభుజంపై తన చిరుగడ్డాన్ని ఆనించి వెన్నముద్ద పెట్టమని

చేయి జాపుతున్నాడు కృష్ణుడు. యశోద వెన్నను ముద్ద చేయడంలో నిమగ్నమై వుంది. కృష్ణుడికి వెన్నపెట్టక పోలేదు. ఒక ముద్దను ఎడంచేతిలో వుంచుకున్నాడు. కొంత తిన్నట్లుగా మూతి చెబుతోంది. ఇంకా కావాలని చేయి జాపుతున్నాడు. యశోద యింకా పెడుతుందా? తప్పకుండా పెడుతుంది. ఆవిడ మొహంలో ప్రసన్నతే గాని విసుగు యిసుమంతగూడా కనిపించడం లేదు. అదీగాక ఆవిడ పెడుతుందని కృష్ణుడికి బాగా తెలుసు. పెట్టని తల్లిదగ్గర చేయిజాపే అవివేకికాడు అతను.

'ఎన్ని తింటావోయ్ వెన్నముద్దలు? అజీర్ణం చేయదూ?' అన్నట్లు చూశాయి జయమ్మ కళ్లు. 'యశోద పెట్టేది వెన్నముద్దలు కాదు, ప్రేమామృతాన్ని. అది అజీర్ణం చేయదు.' జయమ్మ మనసు జవాబు చెప్పింది.

మాతృప్రేమామృతాన్నిచవిచూసేందుకు తల్లిదగ్గర చేరడం, ఆవిడ లాలింపుకు పులకించడం, ఇవి కథల్లోనే కనిపిస్తాయా? నిజ జీవితంలో పొందలేనివా? లేక తన ఒక్కర్తికే ఆ అదృష్టం లేదా? తనకు ఊహ తెలిసినప్పటినుండీ తను తల్లికి దూరంగా ఉండాలని ప్రయత్నించిందేగాని ఆమెకు చేరువ కావాలని ఎప్పుడూ ప్రయత్నించలేదు. అందుకు కారణం ఏమిటో చాలాకాలంవరకు తనకు బోధపడలేదు' ఇప్పుడు తెలుస్తోంది.



'జయం! జయం!! తలుపుతీయి' అమ్మ పిలుపు, తలుపుతట్టిన శబ్దం జయమ్మ ఆలోచనల్ని చెదరగొట్టాయి. జయమ్మ లేచి తలుపు తీయలేదు. అలాగే మంచం మీద పడుకుంది. నాన్నకూడా పిలిచాడు. వంతులు వేసుకుని వారిద్దరూ పిలుస్తూనే ఉన్నారు. తలుపు తీయమంటున్నారు. జయమ్మ దిండులో తలదూర్చి కళ్లు మూసుకుంది.

క్రమంగా జయమ్మకు తలిదండ్రుల పిలుపులు విన్పించడం మానేశాయి. ఆమెలో తిరిగి ఆలోచనలు మొలకెత్తాయి. తనెందుకు తలుపు తీయలేదు. మాతృత్వం అందించే ప్రేమామృతాన్ని కోరుకునే తను తల్లికి దూరంగా ఉండాలని ఎందుకు కోరుకుంటోంది? ఆ ప్రేమామృతాన్ని చవిచూసే అర్హత తనకున్నా, దాన్ని అందించే శక్తి తల్లిలో లేదనా? కాదు ఆమెలో ఆ శక్తి ఉండవచ్చు. కాని ఆ శక్తికి మించిన మరోశక్తి ఆమెలో వుంది. ఆ మరో శక్తికి దూరంగా ఉండాలనే తన అభిలాష, ప్రయత్నమూను.

మధ్యాహ్నం సంఘటన అతి జుగుప్సాకరంగా తోచింది తనకు. అది క్రొత్తగాదు. ఎప్పుడూ అంతే. భోజనాలకి కూర్చున్న సమయంలోనే ఏవేవో సంభాషణలు మొదలెడుతుంది. తెలుగునాట ఏ దంపతులకూ ఏకాభిప్రాయం కుదరదు గాబోలనిపిస్తుంది అమ్మా నాన్నల వాగ్వివాదాలు వింటూంటే. ఎవరో దూరపుచుట్టం కూతురికి పెళ్లి చేస్తున్నట్టు, ఆ పెళ్లికి వెళ్లాలంటుంది అమ్మ. ఎవరొళ్తే పోనిస్తురూ అంటాడు నాన్న. దానిమీద అరగంట చర్చ. తను అక్కడ వున్నాననే విషయం కూడా మర్చిపోయింది తల్లి. చూసిచూసి విసుగొచ్చింది. అన్నం పెట్టుకున్న పళ్లెంతీసి తల్లి మొహంమీద కొడదామన్నంతకోపం వచ్చింది. ఎన్నోసార్లు తండ్రి చెప్పాడు, అన్నం తినేటప్పుడు అనవసరపు ప్రసంగాలు తేవద్దని. ఆవిడ కది బాగా అలవాటైంది. తను ఇక వోర్చుకోలేక విసురుగా లేచి వచ్చేసింది.

దూరంగా ఫిరంగి వేసిన శబ్దం విన వచ్చింది. అంటే ఎనిమిదైందన్న మాట. పగలు పన్నెండింటికి, రాత్రి ఎనిమిదిం


వేసవి
కాలములో
చర్మ
బాధలను పొందకుండుటకు

సల్ఫర్
టాయిలెట్ సోపు
మొటిమలు, చమట పొక్కులు,
వ్యాప్తమైన యితర చర్మ బాధ
లను పోగొట్టి సుఖము నిచ్చును.
BENGAL CHEMICAL
BOMBAY—KANPUR

3 నెలలు ఉచిత బహుమతి
స్త్రీలకు అందాన్నిచ్చె కాశ్మీర్ ఆర్ట్ చీరెలు సరికొత్త ఆకర్షణీయ మైన నమూనాలలోను రంగులలోను యీ బుతువుకు తగినట్లు మావద్ద గల్ల పెద్ద సైజులలో మాత్రమే లభించును. 1 డీలక్సు-చీరెరు. 11లు; 2కి రు.20లు; 3 కి రు. 28లు; 4కి రు. 36/– రెండు లేక అంతకు పై చీరెలకు ఆర్డరు పంపిన వారికి బ్లౌజు గుడ్డ ఉచితం మీ ఆర్డరును పోస్టు పార్శిల్ ద్వారా పంపెదము.

ARVIND AGENCIES (APW-22)
P. B. 1408, Delhi-6.

మనసు-మమత

టికి సమయసూచనగా ఫిరంగి ప్రేలుస్తారు ఈ వూళ్లో. తనకు ఎనిమిదోఏడు వచ్చే వరకూ ఈ ఫిరంగిమోత అంటే భయంగా ఉండేది. కాని అంతకంటే భయం గా వుండేది అమ్మ మాట్లాడుతోందంటే.

మాటకు మాట తోడులేకపోతే వాచాలత్వం తగ్గిపోతుందని స్కూల్లో టీచరు కాబోలు ఒకసారి చెప్పింది. ఆ మాట తన మనసులో బాగా నాటుకుంది. అమ్మతో ఏదైనా మాట్లాడితే, ఆమె తన ధోరణిలో 'లొల్లొడు' ప్రారంభిస్తుంది. అది తను భరించలేదు. అందుకని అమ్మతో మాట్లాడటం తగ్గించింది. అది గమనించిన అమ్మ ఒకరోజు అడగనే అడిగింది 'ఏవిటి జయం, మాటామంతీ లేకుండా ముంగిలా వుంటున్నావ్. ఏదైనా ఆలోచనలో పడ్డావా, లేక ఏమైనా దిగులు పెట్టుకున్నావా మీ నాన్న నీ కోసం సంబంధాలు వెదకటం లేదని ?'

ఆ మాటలకు తనకు చిరాకు వేసింది. నొసలు చిట్లించుకుని తల్లివైపు తీక్షణంగా చూసింది.

'నీకు వాగటానికి మరో విషయం మేం దొరకలేదా ఏం, దాన్ని విమర్శిస్తావ్. అందరి బదులూ నీవు మాట్లాడుతున్నావ్ చాలదూ' తను అందామన్నా అనలేకపోయిన మాటల్ని నాన్న అన్నాడు. తనకు కొంత ఊరట కలిగింది...

ప్రక్కవాళ్ల గోడగడియారం గంటలు కొట్టడం మొదలెట్టింది. 'తొమ్మిది', జయమ్మ లెక్కపెట్టింది. ఆ గడియారాన్ని చూసినా, దాన్నిగురించి ఆలోచించినా అమ్మ స్ఫురిస్తుంది. దాని గంటలే గాకుండా 'టిక్కు టిక్కు' మనే ధ్వనికూడా ఈ యింట్లోకి వినిపిస్తుంది. ఎప్పటిదో పూర్వీకుల నాటిది. చూపులకికూడా పెద్దదిగా, భయంకరంగా కనిపిస్తుంది. ఒకసారి అమ్మకి కోపం వచ్చింది నాన్న ఏదో అన్నాడని. నాన్న యింట్లో వున్నంతసేపూ సణుగుతూనే వుంది. ఆయన ఆఫీసుకు వెళ్లింతర్వాతకూడా ఏదో వంకన ఆయన్ను సాధిస్తూనే వుంది. తను ఆరోజు ఎందువల్లనో స్కూలుకు వెళ్లలేదు. గదిలో కూర్చుని చదువుకుందామంటే అమ్మ గొడవ ఎక్కువైంది. ఆమె ఆపితే ప్రక్కయింటి గడియారం శబ్దం వినిపించేది. ఆ విధంగా ఆ గడియారానికీ, అమ్మకూ పోలిక కుదిరింది.

ప్రక్కయింటి సరోజ తనకు పూర్తిగా వ్యతిరేకం. సరోజకు వాళ్ల గడియారమంటే ఎంతో యిష్టం. వాళ్ల అమ్మ కూడా ఎంతో యిష్టం సరోజకు. ఆ యిష్టానికి కారణమేమిటంటే చెప్పలేదు. 'పదేళ్ల అమ్మాయివి నీ యిష్టాయిష్టాలకు కారణాలు చెప్పలేవా ఏమిటి' అని తను అడిగితే సరోజకు రోషం వచ్చింది. 'మా గడియారం గంటలు కొడుతుంటే సంగీతంలా సుస్వరాలు వినిపిస్తాయి'ట. 'మరి మీ అమ్మ అంటే యిష్టం ఎందుకు' అని అడిగితే సూటిగా జవాబు చెప్పలేకపోయింది. 'నీవూ నా తోడిదానివే గదా. అమ్మ అంటే యిష్టమెందుకో తెలీదానీకు. మీయింట్లో గడియారం లేకపోయినా అమ్మ వుందిగా' అన్నది. నిజమే అమ్మ వుంది. కాని అమ్మ అంటే తనకి ఇష్టం లేదే, అలాగని తను సరోజతో చెప్పలేక పోయింది.

సరోజ చెప్పలేని విషయాన్ని తను తెలుసుకోగలిగింది. ఆ రోజు జయమ్మ సరోజ వాళ్లింటికి వెళ్లింది. సరోజ వాళ్లమ్మ చాపమీద కూర్చుని స్వెట్టరు కాబోలు అల్లుతోంది. సరోజ అమ్మ వొళ్లో తలపెట్టి పడుకుని చదువుకుంటోంది. సరోజ తమ్ముడు మోకాళ్లమీద కూర్చొని సరోజ చదువుకుంటున్న పుస్తకంలోని బొమ్మలను చూస్తూ వాటికి వ్యాఖ్యానం చెబుతున్నాడు, తనకంటే చిన్నదైన చెల్లెలికి. వాడు టక్కున లేచి కూర్చుని 'అక్కా! లవకుశుల్లో ఎవరు పెద్ద? చెప్పు' అన్నాడు. 'లవుడేలేవోయ్' అంది సరోజ నిర్లక్ష్యంగా 'ఓడిపోయావ్, ఓడి పోయావ్' అంటూ చప్పట్లు కొట్టాడు వాడు. సరోజ లేచి కూర్చుంది. 'ఎందుకనో చెప్పు' అంది ఉక్రోషంతో. 'లవుడు ఎంత వయసువాడో ఏ రూపువాడో కుశుడు కూడా అంత వయసువాడు అదే రూపువాడు. ఒకసారి లవుడు ఉయ్యాలలో కన్పించలేదని, వాల్మీకి తన మంత్ర శక్తితో ఒక దర్భ పుల్లను సరిగ్గా లవుని లాంటి పిల్లవానిగా చేశాడు. నిజానికి లవుడ్ని సీత తనతో తీసుక పోయింది

పూజా పుష్పాలకు అడవిలోకి వెళ్తా. కళ్ళు మూసుకుని తపస్సు చేసుకునే మౌని పిల్లవానికి కాపలా ఏం ఉంటాడు లెమ్మనుకుంది ఆవిడ. పాపం, ఆ విషయం తెలీదాయనకు. తను కళ్ళు మూసుక కూర్చున్నప్పుడు ఏ పులో, మరో జంతువో నోటగరచుక పోయిందని భావించాడు. ఆ విషయం సీతమ్మకు తెలియనివ్వకూడదని కుశుడ్ని సృష్టించాడు. అలాంటప్పుడు ఆ ఇద్దరిలో పెద్ద, చిన్నల ప్రసక్తి లేదు.

సరోజ వాళ్ళమ్మ అల్లుతున్న స్వెట్టరును అవతల పడేసి కొడుకును బుగ్గలు తడిమి, మెటికలు విరిచి, గుండెలకి హత్తుకుంది. ఉక్రోష మొచ్చిన సరోజను కూడా దగ్గరికి తీసుకుని ముద్దు పెట్టుకుంది. ఇంతలో జయమ్మను చూసి 'రా జయం' అంటూ ఆప్యాయంగా పలుకరించింది. ఐదుగురు బిడ్డల తల్లి, ఆ తల్లి మొహంలో ఎప్పుడూ విసుగు, చిరాకు, కోపం చూసి ఎరగదు జయమ్మ. సన్నగా సౌమ్యంగా మాట్లాడుతుంది. ఆవిడను చూస్తుంటే తను కూడా సరోజకు అక్కగానో చెల్లెలిగానో పుట్టివుంటే ఎంత బావుండేదో అనిపించింది. ఆ పారవశ్యంలో 'అమ్మా' అని సరోజ వాళ్ళమ్మను పిలువబోయింది కూడా. కాని ఎలాగో నిగ్రహించుకుంది. 'నయమే, నిజంగానే పిల్చాను కాదు. పదకొండేళ్ళ పిల్లవు పరాయి తల్లిని అమ్మా అని ఎలా పిల్చావే' అని నలుగురు నాలుగు విధాలా అనే వాళ్ళు, ముఖ్యంగా తనతల్లి— అనుకుంది జయమ్మ. తనకే సరోజ వాళ్ళమ్మ అంత మంచిదిగా కనిపిస్తే సరోజకు ఆవిడంటే ఎందుకిష్టముండదు?

జయమ్మ ప్రక్కకు వత్తిగిలింది. చాలాసేపట్నుంచి ఒకేవైపుపడుకోడం వల్లనేమో, కుడిచెంప మొద్దుబారి తిమ్మిరెక్కింది. చేత్తో చెంపను రుద్దుకుంటూ కిటికీలోనుంచి చూసింది. ఊరంతా నిద్రపోయింది. చీకట్లోని కీచురాళ్ళు ఒకటే రొద చేస్తున్నాయి. చీకటైనా భయంలేదు తనకు. కాని కీచురాళ్ళ అరుపులంటే పరమ అసహ్యం. చెవులు రెండూ విన్పించడం మానేస్తే బావుండుననేటంతటి చిరాకు. అమ్మగొంతులో ఎన్ని కీచురాళ్ళున్నాయో ననిపిస్తుంటుంది!

ఒకసారి నాన్న ఏదో పనిమీద తెనాలి వెళ్ళివచ్చాడు. ఇంటికి వచ్చేసరికి రాత్రి పెద్దైంది. ఆయన రాగానే అమ్మ అడి

తల్లినుండి పిల్లకు పారంపర్యా వుడ్‌వార్డ్స్' వార్త వాడుకగా వస్తోంది

మీ శిశువును

వుడ్‌వార్డ్స్

గ్రైప్ వాటర్‌తో

ఆరోగ్యంగాను, ఆనందంగాను వుంచండి

తరతరాలనుంచి తెలివైన తల్లులు తమ శిశువులకు వుడ్‌వార్డ్స్' గ్రైప్ వాటర్‌ను వాడియున్నారు. వుడ్‌వార్డ్స్' కడుపులో కుట్టు నొప్పి, పైత్యం, వాయువు మరియు పళ్లు వచ్చునప్పటి, బొబ్బలు, ఈ బాధల నుండి తక్షణ విముక్తి కలిగిస్తుంది.

సురక్షితంగా వుండండి.
నిబ్బరంగా వుండండి.
సర్వదా ఒక సీసాను
దగ్గిరుంచుకోండి.

వుడ్‌వార్డ్స్' గ్రైప్ వాటర్
తెలివైన తల్లులు
నంద ఏళ్లకు మించి
వాడుచున్నారు.

AT. 30 Tl.

మైదలపడగోపాలస్వామి
బాల ప్రాశ
బిడ్డలకు
రుచికరమైన టానిక్కు
1898నుండి ప్రసిద్ధిగాంచినది
ఆయుర్వేదాశ్రమం
ప్రైవేట్ లిమిటెడ్
100 జి. ఎన్. రోడ్ మదరాసు 17

ఆపరేషన్ లేకుండా!
స్త్రీ సంజీవి నెం. 1
సంతాన పరిమితికి
సంతాన పరిమితి సులభము సాధ్యము. ఈ ఔషధం మన మహా ఋషులు లేనాడో వివరించిన మూలికా యోగములలో నేడత్యవసరము, అతి ముఖ్యమునైన మహా యోగము ఆరోగ్యభంగ మేమాత్రం లేదు. ఔషధ సేవ 3 రోజులు మాత్రం. పత్యం లేదు. సంతానం కలుగదు. 10 సంవత్సరముల నుండి, వైద్య సోదర, సోదరీమణులచే ప్రశంసింపబడుచున్న దివ్యౌషధం.
వెల: రు. 10–00 పోస్టేజి ప్యాకింగ్ అదనం.
శ్రీనాగార్జున మూలికా కుటీరం,
రైల్వే స్టేషన్ వద్ద,
రామాలయం వీధి, తెనాలి–2.

వాయిదాల చెల్లింపుపై ట్రాన్సిస్టర్
నెలకు రు. 10/- వంతున సులభముగా చెల్లించి రు. 320 వెలగల ప్రపంచ ఖ్యాతిగల టెలిక్వీన్ పోర్టబుల్ 3 బ్యాండ్స్ 8 వరల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్లు పొందండి. వివరములకు:

ATLAS CO., (APW-M22)
Box No. 1329, Delhi-6.

మనసు-మమత

గింది 'వాళ్ళింటికి వెళ్ళొచ్చారా?' అని.

'ఎవరింటికి?'

'అదేనండి, అవధాన్లుగారింటికి.'

'ఏ అవధాన్లు, ఎందుకు?'

'అదేమిటండీ, వాళ్ళబ్బాయికి మనమ్మాయిని యిస్తే బావుంటుందని మొన్న మా పినతల్లి దగ్గర్నుంచి ఉత్తరం రాలా?' దీర్ఘం తీసింది.

'నే నిప్పుడు పెళ్ళి సంబంధాలు చూడటానికి వెళ్ళనా, కోర్టుపనిమీద వెళ్ళానా?'

'ఏపనిమీద వెళ్తేనేం. అన్ని పనులూ చూసుక రాగూడదూ? ఏపనిమీద వెళ్తే అంతవరకే పూర్తి చేసుకరావాలని శాస్త్రంలో రాసుందా? పిల్లకు పన్నెండేళ్ళు నిండుతున్నాయి గదా. ముందునుంచీ కొంచెం తొందరపడి కాస్త మంచి సంబంధం వెదుకుదామనే ఇది ఎందుకుండదు మీకు? అసలు మీకా యావే వున్నట్లు కనిపించదేం ఖర్మ. అయ్యో, అయ్యో, అయ్యో! నలుగురూ ఏమైనా అనుకుంటారనే ఇంగితం కూడా లేకపోయె మనిషికి. ఛీ ఛీ' అంటూ లోపలికి వెళ్ళింది.

'ఇంగితం నీకుంది? తిరిగి తిరిగి వచ్చిన మొగుణ్ని గడపదగ్గరే ఆపి, ఏదో మునిగిపోయినట్లు వ్యవహారాలు మాట్లాడకపోతే, కొంచెం నిదానించి, తీరిక చిక్కినతర్వాత అడక్కూడదూ అవన్నీ, నీ ఖర్మగాదు, నా ఖర్మ' అని తిట్టుకోడం ప్రక్క గదిలోని తను చూసింది. చూసి, మనసుకు కష్టంతోచి కళ్ళుమూసుగుంది.

ఇప్పుడా సంఘటన జ్ఞాపకమొచ్చి మళ్ళీ మనసు చివుక్కుమంది. కళ్ళుమూసుగుంది. దూరంగా చంటిపిల్లవాని ఏడ్పు—ఆ ఏడ్పు సగంలోనే ఆగిపోవడం — విన్పించింది. మాతృస్తన్యంతో ఏడుపు సగంలోనే విరిగి వుంటుందని అనుకుంది జయమ్మ.

కిటికీదగ్గర మనిషి అలికిడి వినిపించింది. జయమ్మ కళ్ళుతెరిచి చూసేసరికి అక్కడెవరూ లేరు. బహుశః అమ్మగాని, నాన్నగాని వచ్చివుండవచ్చు, తనని అన్నానికి పిలవడానికి. తను నిద్రపోతున్నాననుకుని నిద్రలేపడం యిష్టంలేక మళ్ళీ వెళ్ళిపోయారేమో ననుకుంది.

తను అన్నం మానేస్తే అమ్మా, నాన్న ఇంతగా మథనపడిపోతున్నారు. పాపం ఆవు దూడపాలు తాగలేదుట. ఆవు తన బిడ్డకు ఆకలి తీరలేదని బాధపడుతోందా? అసలు దూడకేమైంది? జ్వరమా? తలనొప్పా? ఏదైనా, మందు యివ్వవద్దూ? మందు లేకుండా ఎలా తగ్గుంది?

జయమ్మ నవ్వుకుంది. ఏమిటీ తన ఆలోచనలు? ఇలాంటి ఆలోచనలు తనకేనా లేక అందరికీ వస్తుంటాయా? సరోజ కూడా యిలానే ఆలోచిస్తుంటుందా? సరోజకేం ఖర్మం? హాయిగా అమ్మతో కబుర్లు చెప్పుకుని నిద్రపోతూ తీయటి కలలు కంటుంటుంది. జయమ్మ కెందుకో ఏడ్పు గొంతువరకూ వచ్చి ఆగిపోయింది ...

ఆ రోజు సరోజ తమ్ముడు వచ్చి 'నిన్ను మా అక్క అర్జంటుగా రమ్మంటోంది' అని చెప్పాడు. తను వెళ్ళింది. వరండాలో సరోజవాళ్ళ అమ్మ కన్పించి తనని చూసి నవ్వింది. తన వూహాలోని 'అమ్మ' మొహం ఆమెలో కన్పించి క్షణం ఆగి చూస్తూ నిల్చుంది. 'సరోజ లోపల వుంది, వెళ్ళు జయం' అంది ఆమె. తనులోపలికి వెళ్ళింది. అక్కడ ఎవరో కూర్చుని పుస్తకం చదువుతోంది. 'సరోజ ఎక్కడ' అని తను అడిగింది. జవాబుగా గలగలమని నవ్వుతూ కూర్చున్న ఆ వ్యక్తి లేచి తన దగ్గరకు వచ్చింది. తను పోల్చుకోలేదు ఆమె సరోజ అని. అరే! ఏమిటి ఈ మార్పు!

తను ఆశ్చర్యంలోనుండి తేరుకోక ముందే సరోజ అడిగింది. 'జయం, ఎలా వున్నాను నేను చీర కట్టుకుంటే. మా అమ్మ పట్టుచీర యిది. దీని ఖరీదెంతో తెలుసా'

తనకా వివరాలన్నీ అక్కర్లేకపోయాయి. తను అడిగిందల్లా ఒక్కటే 'నీవి చీర ఎందుకు కట్టుకున్నావ్?'

'ఎందుకేమిటి, మా అమ్మ కట్టుకోమంది. లేదు, కట్టింది'

'ఎందుకు?'

'నీ ప్రశ్నలకు జవాబులు చెప్పలేను బాబూ' అని బుంగమూతి పెట్టి, 'చీర కట్టుకోడమే కాదు, ఇంకా ఇలాంటివెన్నో నేర్చుకోవాలిట మా అమ్మ చెప్పింది.' అన్నది.

ఇంతలో సరోజ వాళ్ళమ్మ వచ్చి 'నీవు కూడా ఓసారి చీర కట్టుకో రాదూ' అన్నది నవ్వుతూ.

'నా కెందుకూ?' తనకేమో లేనట్లు

తక్కువైనట్లు మనసులో వెలితి ఏర్పడింది.

'మంచిదానివి, పధ్నాలుగో ఏడు వస్తోంది కదా, రేపో మాపో పెద్దమనిషి వౌతావ్. ఎందుకంటావేమిటి' అన్నదామె.

తను వెంటనే యింటికి వచ్చేసింది, వాళ్ళు పిలుస్తున్నా విన్పించుకోకుండా.

ఎంతసేపటికీ తనకు పెళ్ళి, సంబంధం చూడటం — ఇలాంటి విషయాలే అమ్మ నాన్నతో మాట్లాడుతుంది. సరోజ వాళ్ళమ్మలాగా తనకి చీర కట్టుకోడం, అలాంటి విషయాలెప్పుడూ చెప్పదు. సరోజ వాళ్ళమ్మ సరోజ పెళ్ళిని గురించి ఎప్పుడూ మాట్లాడినట్లు లేదు. పైగా వింత వింత కబుర్లు, విశేషాలు ఎప్పుడూ చెబుతుంటుంది ఆసక్తిగా. ఏమిటీ తేడా ఈ అమ్మకు, ఆ అమ్మకూ ?

సరోజ వాళ్ళమ్మ ఎప్పుడూ పుస్తకాలు చదువుతుంటుంది. అమ్మ ఎప్పుడైనా చదివితే వచనభాగవతం చదువుతుంది అందుకని సరోజ వాళ్ళమ్మకు క్రొత్త క్రొత్త విషయాలు తెలుస్తుంటాయేమో. వాటిని సరోజకు చెబుతుంటుంది. మరి తనూ పుస్తకాలు చదివి తెలుసుకోవచ్చుగా. ఈ ఆలోచన బాగా ఉందనిపించింది జయమ్మకు. చక్కటి ఆలోచన తనకు వచ్చినందుకు తనను తానభినందించుకుంది.

చదివిన కొద్దీ యింకా చదవాలనే తృష్ణ బయలుదేరింది జయమ్మలో. ఎన్నో పుస్తకాలలో తల్లీ, బిడ్డల అనుబంధాల్ని గురించి, ప్రేమానురాగాల్ని గురించి చదివింది. ఆ రచనలు ఆమెలో తల్లీ, బిడ్డల బాంధవ్యాల్ని గురించి కొన్ని దృఢమైన అభిప్రాయాలను కలిగించాయి. నిజ జీవితానికీ సాహిత్యానికీ ఉండే తారతమ్యాలూ, సారూప్యాలూ బోధపడ్డాయి.

జయమ్మ ఆవులించింది. మనసు అలసిపోయింది. నిద్రాదేవి వొడిలోకి జారిపోబోయింది. ఇంతలో—

'అంబా' అనే శబ్దం వినిపించింది. జయమ్మ లేచి కూర్చుంది. పాలు తాగని ఆవుదూడ గుర్తుకొచ్చింది. పాపం, దానికెలా వుందో! ఆవు అరుపు వినిపించిందిప్పుడు. ఆవు ఎందుకు అరిచింది? దూడకేమీ కాలేదు గదా! పాపం, ఆ దూడంటే ఆవుకు ఎంత ప్రేమో? దూడ శరీరమంతా నాలుకతో తడుపుతుంది ఆవు. నోరులేని జంతువులు ప్రేమను వ్యక్తం చేసే చేష్ట అదేగా! తల్లిప్రేమ వాహినిలో మునిగి తేలడం ఎంత అదృష్టం! ఆ అదృష్టం తనకు లేదు. ఆవు దూడకుంది. సరోజకూ వుంది. 'నీ మీద మీ అమ్మకు ప్రేమ లేదనుకున్నావా' అని ఎవరో అడిగినట్లయింది తనను. ఆ ప్రశ్న తనూ చాలా సార్లు వేసుకుంది. కాని, ప్రేమ ఉన్నా లేదా అనికాదు తనకు కావలసింది. ఆ ప్రేమ సరైన మార్గంలో తనకు నచ్చే విధంగా ప్రదర్శితమవుతోందా లేదా అని. నోరులేని జంతువుల పాటి ప్రేమ ప్రకటన అమ్మ ఎందుకు చేయలేక పోతోంది?

జయమ్మ మంచం దిగి నిల్చుంది. అన్నం తినకపోవడం వల్లనేమో వళ్ళు తూలింది. గోడను పట్టుకుని నిలద్రొక్కుకుంది. అక్కడే వున్న కూజాలోని మంచి నీళ్ళు రెండు గుక్కలు తాగి క్రిందకు దిగింది. దూడను ఆవు దగ్గరికి తీసుకవెళ్ళి వదిలి రావాలని, దూడ తల్లి దగ్గర పాలు తాగుతుంటే ఆ రెండు జంతువుల హావభావ ప్రకటనను చూడాలనుకుంది.

ఆవు దూడ వెల్లకిలా పడుకుని వుంది. కదలిక కల్పించలేదు దానిలో. దూడకు దగ్గరగా పోయింది. చీకట్లో తను చూడనేలేదు, దూడ నీళ్ళు తాగటానికని అక్కడ పెట్టివున్న దబరా గిన్నె తన కాలికి తగిలి శబ్దం చేస్తూ దొర్లింది. గిన్నెలో మిగిలి వున్న కాసిని నీళ్ళు నేల మీద మడుగు గట్టాయి.

ఆ ధ్వనికి యింట్లో నుండి రాఘవయ్య, మీనాక్షమ్మ హడావిడిగా బయటికి వచ్చారు. 'ఎవరూ, జయం!! స్విచ్!!!' రాఘవయ్య లైటు వేశాడు.

'ఏమిటి తల్లీ. ఇంత రాత్రప్పుడు ఒక్కర్తెవూ క్రిందికి దిగి వచ్చావుటే. ఏం చేస్తున్నావిక్కడ? తల నొప్పి తగ్గిందా? వొంట్లో ఎలా వుంది? ఏదీ, యిలారా చూస్తాను.'

మీనాక్షమ్మ మాటలు పూర్తి కానే లేదు. కెవ్వుమని కేకవేసి జయమ్మ మేడపైకి పరుగెత్తింది. చివరిమెట్టు ఎక్కుతూనే కుప్పలా కూలిపోయింది.

రాఘవయ్య, మీనాక్షమ్మ గుండెలు బాదుకుంటూ, శోకాలు పెడుతూ పైకి చేరారు. ఆ గోలకు ఆవు బెదిరిందేమో గాడచుట్టూ తిరుగసాగింది.

* * *

తెల్లవారింది. తెల్లవార్లూ రాఘవయ్య, మీనాక్షమ్మ, డాక్టరు— కన్ను మూయ లేదు. జయమ్మ కన్ను తెరవనూ లేదు.

బారెడు ప్రొద్దెక్కినా ఆవును గురించి, దాని మేత, నీరు గురించి ఎవ్వరూ అనుకోలేదు ఆవు దూడను గురించి ఎవరూ అనుకోవలసిన అవసరం లేకపోయింది. మరి కాసేపటికి ఆవు దూడను ఎవరో తీసుకవెళ్ళేరు. ఆవు చూస్తూ నిల్చుంది. అంతా



దర్బార్ చాంద (కుంకుం) & కాజల్, తయారు చేయువారు
రాంబీర్ కంపెనీ, బొంబాయి-4 (ఇండియా)

మనసు-మమత

అయిన తర్వాత కాసేపు అటూ యిటూ పిచ్చిగా తిరిగింది.

ప్రొద్దు తిరిగేసరికి జయమ్మకు జ్వరం జారింది. కళ్ళు తెరిచింది. ఆ కళ్ళలో ఇదివరకటి వెలుగులేదు. పిచ్చిగా చూస్తుంది. భీతితో వణుకుతుంది. దిగులుగా కూర్చుంటుంది, పిలిచినా పలుకదు. పలికినా మన భాష మరచి పోయినట్లు అర్థంలేని మాటలు. ఎప్పుడూ మేడమీది గదిలో కిటికీ దగ్గర కూర్చుని క్రిందకి చూస్తుంది. నెమరువేస్తూ పడుకున్న ఆవును చూసి నిట్టూరుస్తుంది.

అలా ఎన్నాళ్ళు కూర్చుందో!

* * *

ఇది జరిగి ఎన్నాళ్ళో అయింది.

పురిటికోసం పుట్టింటికి వచ్చింది సరోజ. మనవడికోసం పూలుతో స్వెట్టరు అల్లుతోంది సరోజ వాళ్ళమ్మ.

ఉన్నట్టుండి ఏదో గుర్తుకువచ్చిన దానిలా అడిగింది సరోజ 'అమ్మా జయమ్మ ఎలావుందమ్మా ?'

'జయమ్మకేమే. నిక్షేపంలా వుంది. సాహితీ లోకాన్ని ఊపేస్తోందనుకో. ఆమె కథగాని సీరియల్‌గాని, గేయంగాని, నాటిక గానీ లేకుండా ఏ పత్రికా రావడం లేదంటే నమ్మ. అమ్మాయ్ సరూ! తల్లి ప్రేమ ఎలావుండాలో; పిల్లలపెంపకం ఎలా వుండాలో నీవు తెలుసుకోవాలంటే జయమ్మ రాసిన నవలలు చదివి తీరాల్సిందే.'

'అయితే ... అమ్మా! జయ అనే పేరుతో...'

'జయమ్మే రాస్తోంట.'

సరోజ సంతోషాన్ని పట్టలేకపోయింది. చిన్ననాటి స్నేహితురాల్ని ఎప్పుడు చూద్దామా అనే తహతహతో జయమ్మగారింటికి వెళ్ళింది.

'ఎవరూ?' అంది పుస్తకం చదువుకుంటున్న జయమ్మ, సరోజను చూస్తూనే.

'నేను జయం! సరోజని' అన్నది ఆనందంతో సరోజ.

'ఓ...నువ్వా' అంటూ తిరిగి పుస్తకం తెరిచింది జయమ్మ, నిర్లిప్తంగా.